క్లుప్తంగా

సువ్వానిపేటలో ఆధ్యాత్మిక సందడి



ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొత్తపేట పంచాయతీ సువ్వానిపేటలో కొత్తగా నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. రెండు రోజులుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితుల ఆధ్వర్యంలో విశేష హోమాలు, పూజలు చేపట్టడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిపై దేవుని కృప



రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విజయనగరం టౌన్: దేవుని కృప ప్రతిఒక్కరిపైనా ఉండాలని సిమ్స్ ప్లాటినమ్ బాప్టిస్ట్ చర్చి కార్యదర్శి సంఘమిత్ర డాక్టర్ ఆర్ఎస్. జాన్ ఆకాంక్షించారు. జిల్లాలోని వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో కలిసి చర్చి ఆవరణ వద్ద రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం ప్రారంభించారు. ర్యాలీ చిన్నవీధి, న్యూపూర్ణ జంక్షన్, గంటస్తంభం, పెద్దవీధి మీదుగా సాగింది. కార్యక్రమంలో ఎస్ఎంబీ చర్చి అధ్యక్షుడు టి.ఆనందరావు, సీబీ చర్చి పాస్టర్ ప్రేమ్, ఏఐసీసీ అధ్యక్షుడు వై.యబ్బోజుచౌదరి, బిషప్ సత్యరాజ పిరిడిపాల్, యేసుదాస్, కరుణ, భానుశామ్యూల్, మధుమనోహర్, శ్రీనివాస్, పాల్, తదితరులు పాల్గొన్నారు.

అనధికార భవన నిర్మాణంపై ఫిర్యాదు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

నెల్లిమర్ల: నగర పంచాయతీలో నిర్మిస్తున్న అనధికార భవనంపై ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మున్సిపల్ అధికారులకు శనివారం ఫిర్యాదు చేశారు. పట్టణ పరిధిలోని మొయిద జంక్షన్‌లో ఉన్న సినిమా థియేటర్ వద్ద అనధికారికంగా ఆరు అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జానా ప్రసాద్, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, పాండ్రంకి సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్, తదితరులు కమిషనర్ పి. బాలాజీప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. ఫిర్యాదు చేసిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు పైల మురళి, పి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ



భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని రామతీర్థంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ ప్రతినిధి మామిడిపాక సత్యనారాయణ, చంద్రశేఖర్, సతీష్ ఆధ్వర్యంలో 250 లీటర్ల మజ్జిగను భక్తులకు అందజేశారు. వేసవి నేపథ్యంలో రామతీర్థం దేవస్థానానికి వచ్చిన భక్తుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని, ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చంటి, హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అందుబాటులో ఉండాలి

- డీఎంహెచ్ఓ భాస్కరరావు



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

నెల్లిమర్ల రూరల్: పీహెచ్‌సీల్లో వైద్యారోగ్య సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని డీఎంహెచ్ఓ భాస్కరరావు అన్నారు. మండలంలోని సతివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి సూచికలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లకు కనిపిస్తున్నా.. అబద్ధాలేనా..!



నెల్లిమర్లలో అందుబాటులోకి వచ్చిన అర్బన్ పీహెచ్‌సీ

- నియోజకవర్గ అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లకు పైగా ఖర్చు
- 6,311 అభివృద్ధి పనులు
- అందుబాటులో ప్రభుత్వ భవనాలు
- అన్ని గ్రామాలకూ బీటీ రహదారులు
- వాడవాడల్లోనూ సీసీ రహదారులు, డ్రైయిన్లు
- మరో రూ.3,500 కోట్లతో శరవేగంగా విమానాశ్రయ నిర్మాణ పనులు
- అభివృద్ధి లేదంటూ కూటమి అభ్యర్థి అసత్య ప్రచారం
- మండిపడుతున్న ప్రజలు

నెల్లిమర్ల రూరల్: ఆమెకు కనీస రాజకీయ అనుభవం లేదు.. అంతా బిజినెస్ మైండే.. రాజకీయాన్ని కూడా వ్యాపార కోణంలో చూస్తూ లబ్ధి పొందాలనుకుంటోంది కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం నాగమాధవి.. నియోజకవర్గంలో అభివృద్ధి లేదని, రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ ఓ నలుగురిని వెంటేసుకుని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుండడంతో జనం నవ్వుకుంటున్నారు. గ్రామాల్లో ఆమె ప్రసంగిస్తున్న సమయంలో ఎదురుగా ఉన్న సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ భవనాలు, రోడ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి కళ్లకు కనిపిస్తున్నా..తప్పుడు ప్రచారాలు చేస్తున్న మాధవిపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వాడవాడలా ప్రభుత్వ భవనాలు..

పంచాయతీరాజ్ శాఖ ద్వారా నియోజకవర్గంలో సుమారు రూ.30.60 కోట్ల నిధులతో 84 సచివాలయ భవనాలను నిర్మించారు. మరో రూ.16.13 కోట్ల నిధులతో 74 రైతుభరోసా కేంద్రాలు.. రూ.12.25 కోట్ల అంచనా వ్యయంతో 69 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించారు. వాటి ద్వారా ప్రజలకు ఉన్న ఊరిలోనే మెరుగైన సేవలు అందుతున్నాయి.

మరికొన్ని ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలు ఇలా..

తాగునీటి వనరుల పనులకు చేసిన ఖర్చు	: రూ. 64.97 కోట్లు
తారకరామతీర్థ సాగర్ ప్రాజెక్ట్ పనులకు	: రూ. 194.40 కోట్లు
సాగునీటి వనరుల పనులకు కేటాయించిన ఉపాధి నిధులు	: రూ. 20.82 కోట్లు
డీడబ్ల్యూఎంఏ ద్వారా ఉపాధి హామీ పనులకు చేసిన ఖర్చు	: రూ. 535.48 కోట్లు
గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన 435 పనులకు	: రూ. 11.16 కోట్లు
నెల్లిమర్ల నగర పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు	: రూ. 9.31 కోట్లు

రహదారులకు మహర్దశ..

నియోజకవర్గంలో రూ.35.55 కోట్ల నిధులతో మొత్తం 1152 సీసీ రహదారులు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో 11 బీటీ రహదారుల నిర్మాణాలకు రూ. 10.88 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా నాలుగు మండలాల్లో రూ.139.51 కోట్ల వ్యయంతో మొత్తం 34 రోడ్ల పనులు పూర్తి చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక మారుమూల పల్లెల్లో కూడా రహదారి నిర్మాణాలు పూర్తయ్యాయి.

బాగుపడిన పాఠశాలలు..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చారు. మనబడి నాడు - నేడు పథకం ద్వారా నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రూ.73.67 కోట్ల నిధులతో 288 అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడంతో అడ్మిషన్లు జోరందుకున్నాయి.

30 పడకల ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం, నెల్లిమర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 30 పడకల ఆస్పత్రులుగా అప్‌గ్రేడ్ చేశారు. దీని కోసం రూ.8.81 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసింది. ఆ నిధులతో ఆస్పత్రుల్లో మెడికల్ ఆక్సిజన్ పైప్‌లైన్లు ఏర్పాటు చేశారు. జరజాపుపేటలో రూ.1.10 కోట్లతో అర్బన్ పీహెచ్‌సీని నిర్మించారు.

ఉత్తరాంధ్రకే తలమానికం.. భోగాపురం విమానాశ్రయం

భోగాపురంలో అంతర్జాతీయ విమానశ్రయ నిర్మాణానికి గతేడాది మే 4వ తేదీన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.3,500 కోట్ల నిధులతో విమానాశ్రయ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీఎంఆర్ పనులు చేపడుతుండగా.. 2025 సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.



భోగాపురంలో చురుగ్గా జరుగుతున్న విమానాశ్రయ నిర్మాణ పనులు

గతానికి, ఇప్పటికీ ఎంతో తేడా...



అభివృద్ధి విషయంలో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఎంతో వ్యత్యాసం ఉంది. గ్రామాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. సీసీ రహదారులు, డ్రెయిన్ల నిర్మాణాలు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయి.

– లెంక సావిత్రి, ఏటీ అగ్రహారం, నెల్లిమర్ల మండలం

అభివృద్ధి జరిగింది..



గ్రామాల్లోకి వెళితే సచివాలయ, రైతుభరోసా, విలేజ్ క్లినిక్ భవనాలు కళ్లకు ఇంపుగా కనిపిస్తున్నాయి. వాటి ద్వారా ఉన్న ఊరిలోనే అన్ని పనులు సకాలంలో పూర్తవుతున్నాయి. ఇంతకంటే అభివృద్ధి ఇంకేమి కావాలి. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం ఏ స్థాయిలో జరిగిందో...అభివృద్ధి కూడా అదే స్థాయిలో జరిగింది. ప్రభుత్వ పాఠశాలలను అందంగా తీర్చిదిద్దారు.

– రెడ్డి సన్యాసినాయుడు, కొండగుంపాం గ్రామం, నెల్లిమర్ల



ఇటీవల నిర్మించిన నెల్లిమర్ల-రణస్థలం ప్రధాన రహదారి

వాస్తవాలను దాచలేరు..



గ్రామాల్లో ఏ మేరకు అభివృద్ధి జరిగిందో క్షేత్రస్థాయిలో నివసిస్తున్న మాకు బాగా తెలుసు. గతంలో కనీసం డ్రైనేజీలను కూడా బాగు చేయలేదు. ఇప్పుడు అన్ని వీధుల్లో సీసీ రహదారులు, డ్రెయిన్లు పూర్తి చేశారు. కంటికి కనిపిస్తున్న వాస్తవాలను ఎవరూ దాచలేరు.

– ఆర్. రేవతి, సతివాడ గ్రామం, నెల్లిమర్ల మండలం

హామీలు అమలు చేసిన ఘనత జగనన్నదే..



జమ్మునారాయణపురం, పదాలపేట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల , ఎంపీ బెల్లాన చంద్రశేఖర్

- కూటమి నాయకత్వంలో బీసీలకు అన్యాయం
- విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే కోలగట్ల
- నగరంలోని పదాలపేటలో ప్రచారం

విజయనగరం: ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో 29 శాసనసభ స్థానాలకు గాను టీడీపీ కేవలం ఆరు స్థానాల్లో మాత్రమే బీసీలకు అవకాశం కల్పించిందన్నారు. కాని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సీట్లు కేటాయించారని తెలిపారు. నగర శివారులో గల జమ్మునారాయణపురం, పదాలపేట ప్రాంతాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తులనున గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థలతో గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ పథకాలను గత పాలకులు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే నగరంలోని రహదారుల విస్తరణ, ప్రధాన జంక్షన్ల అభివృద్ధి, నిరంతర తాగునీటి సదుపాయం కలిగాయని చెప్పారు. అంతకుముందు ఆయా ప్రాంత ప్రజలు కోలగట్ల, బెల్లానకు పూలమాలలు వేసి, హారతులిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మేయర్ వి.విజయలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్ల త్రినాథరావు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ సంగంరెడ్డి బంగారునాయుడు, సర్పంచ్ సువ్వాడ శ్రీదేవి, కార్పొరేటర్ ఆల్తి సత్యకుమారి, జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో నూతనంగా చేరిన వారితో కోలగట్ల, బెల్లాన

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ కూటమికి చెందిన పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. జమ్ము నారాయణపురం బీసీ కాలనీకి చెందిన పలువురికి ఎమ్మెల్యే కోలగట్ల, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కొప్పలవెలమలకు అన్యాయం..



సమావేశంలో పాల్గొన్న కొప్పల వెలమ సంక్షేమ సంఘ సభ్యులు

- కొప్పల వెలమ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పరదేశినాయుడు

విజయనగరం ఫోర్ట్: వైఎస్సార్‌సీపీ మినహా మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు కొప్పల వెలమలకు అన్యాయం చేశాయని కొప్పల వెలమ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కిలపర్తి పరదేశినాయుడు అన్నారు. కామాక్షినగర్‌లోని వెలమభవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి విజయనగరం జిల్లాలో కొప్పల వెలమలకు ఒక్క ఎమ్మెల్యే సీటు గాని, ఎంపీ సీటు గాని కేటాయించకుండా టీడీపీ కూటమి మోసం చేసిందన్నారు. బీ-ఫారం ఇవ్వడానికి ఇంకా సమయం ఉన్నందున ఇప్పటికైనా వెలమలకు ఎమ్మెల్యే, ఎంపీ సీటు కేటాయించాలని కోరారు. లేని ఎడల తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. సమావేశంలో కొప్పల వెలమ సంఘ జిల్లా అధ్యక్షుడు బొత్స వరప్రసాద్, జిల్లా కార్యదర్శి తెంటు కాశినాయుడు, అధికార ప్రతినిధి మేశాపు శ్రీహరినాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బోకం కుమార్, గుణుపూరు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

నెల్లిమర్ల: ఎన్నికల్లో పీఓ, ఏపీఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈఆర్ఓ నూకరాజు సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీఓ, ఏపీఓలకు నియోజకవర్గ స్థాయి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎం, వీవీ ప్యాట్లు తనిఖీ చేసి వినియోగించాలన్నారు. అంతేకాకుండా ఓటర్ల జాబితా సరిచూసుకోవాలని సూచించారు. ఈవీఎంలో ఇబ్బందులు వస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్ఓ డి. ధర్మరాజు, ఎన్నికల డీటీ వీవీఎస్ఎన్ మూర్తి, శిక్షకులు సీహెచ్ ఆనందమూర్తి, పి. త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డెంకాడ: మండలంలోని మోపాడ వద్ద ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రథమ ఇంటర్, ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ జి.భవాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

డ్రైవర్లకు కనీస వేతనాలు



సమావేశంలో మాట్లాడుతున్న తులసీరామ్

విజయనగరం పూల్‌బాగ్: ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణాశాఖలో పనిచేస్తున్న హైర్‌బస్ డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏపీపీటీడీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తులసీరామ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2012 నుంచి కనీస వేతనాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జి. సురేష్, ధనుంజయ్, రాము, సంతోష్‌కుమార్, సూర్యనారాయణ, గణేష్, శ్రీను, గోవింద్, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే.. జగనన్నే మళ్లీ రావాలి..



కృష్ణాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు

పూసపాటిరేగ: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని రోలుచప్పిడి, కృష్ణాపురం, చౌడువాడ, కోనయ్యపాలెం, కొణతాలపాలెం గ్రామాలలో శనివారం ప్రచారం నిర్వహించారు. మహిళలు, వృద్ధులు, యువత అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాలు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఐదేళ్లుగా నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దెత్తున జరిగాయని చెప్పారు. కుల, మత రాజకీయాలకతీతంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతోందని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసి డీబీటీ పద్ధతిలో 130 సార్లు బటన్ నొక్కి 2.75 లక్షల కోట్ల రూపాయలను పేద ప్రజలకు నేరుగా అందజేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కుళాయిలు మంజూరు చేయించామన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణమాఫీ, జీరోవడ్డీ ఇస్తానని హామీ ఇచ్చి దగా చేశారని మండిపడ్డారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థలతో సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీకి ఓటుతో ఆశీర్వదించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ మహంతి మహంతి కల్యాణి, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, మొంగం నాగబాబు, మొంగం మంగమ్మ, అల్లాడ రమేష్, ఎన్. సత్యనారాయణరాజు, దాడిశెట్టి త్రినాథరావు, కొయ్య ఎల్లన్నరెడ్డి, పట్టిపు శ్రీనివాసరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, డి. ఈశ్వరరావు, పిన్నింటి నారాయణరావు, పతివాడ సత్యం, బొల్లు రమేష్, పైడి మధు, తాడిశెట్టి బాబు, జనపాల అప్పారావు, వాళ్లె సన్యాసినాయుడు, గాబు సూరప్పన్నరెడ్డి, కోట్ల రఘు, మహంతి లక్ష్మణరావు, శాంతాటి శ్రీనివాసరావు , ఎడ్ల రామకృష్ణ, టొంపల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.



ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ సురేష్‌బాబు, తదితరులు